# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 433 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.08.08.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జీలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# గతంలో సంసారం 'చీకట్లోనే' జరిగేది, జీవితాలు వెలుగులో ఉండేవి, నేడు సంసారం వెలుగులోకి వచ్చి జీవితాలు చీకట్లో మగ్గుతున్నాయి....

## కప్పుకోవాల్సిన వాటిని చూపిస్తూ, చూపించాల్సిన అందమైన ముఖాన్ని కప్పేస్తున్నారు...

నాడు కొందరికే మందు, విందు అలవాటు
నేడు కొందరే వీటికి దూరం..
నాడు కష్టమొస్తే, కుటుంబంలోని పెద్దలు ధైర్యం చెప్పేవారు,
నేడు కొన్ని కుటుంబాలలో కలహాలకు
పెద్దలే కారణమౌతున్నారు..
నాడు తినడానికి శ్రమించి సంపాదించే వాళ్ళం,
నేడు కదల కుండా కూర్చుని సంపాదిస్తూ....
తిన్నది అరగడానికి వాకింగు శ్రమిస్తున్నాం,
నాడు పండ్లు, పాలు తిని బలంగా బోలెడు
మంది సంతానాన్ని కని పోషించాము..
ఇప్పుడు సంసారం చేయడానికే
మందులు మింగుతున్నారు..
ఇంక పిల్లలెక్కడ
అందుకేగా అన్ని చోట్లా
సంతాన సాఫల్యకేంద్రాలు...
గతంలో అందరూ హార్డ్‌వేర్ ఇంజనీర్లే..
మనసు మాత్రం సాఫ్ట
ఇప్పుడు అంతా
'సాఫ్ట్ వేర్ ఇంజనీర్లే' మనసు మాత్రం హార్డు!!!!
అప్పుడు వైద్యుడు ఇల్లిల్లూ తిరిగి వైద్యం
చేసేవాడు, అమృతాంజనానికే జబ్బులు తగ్గేవి!
ఇప్పుడు తలకాయనొప్పికే ఇళ్ళమ్ముకునేంత ఖర్చు ఔతోంది!!
నాడు దొంగలు 'నట్టింట్లో' పడి దోచుకెళ్ళేవారు,
నేడు దొంగలు దొరల్లాగా 'నెట్ ఇంట్లో' దోచేస్తున్నారు....
ఒకప్పుడు చదువులేనోడు దొంగగా మారేవాడు
గతిలేక ..ఇప్పుడు దొంగతనాలు చేయడానికే కొత్త కోర్సులు
చదువు తున్నారు సైబరు నేరగాళ్ళు....
అప్పుడు అప్పు చేయాలంటే తప్పు చేసినట్లు బాధపడే వాళ్ళం,
ఇప్పుడు క్రెడిటు కార్డు మీద అప్పుతో కొనుక్కోడమే
క్రెడిటు గా ఫీలౌతున్నాం..
ఒకప్పుడు పాలు, పెరుగు అమ్మి, సొమ్ము
చేయలేక తాగేవాళ్ళం..
ఇప్పుడు రెడీ మేడు చపాతీలు , పొంగలి దాంటో
కూరతో సహా కొనుక్కొచ్చుకొని తింటున్నాం...
చైనా నుండి ఒకనాడు పింగాణీ వస్తువు లొచ్చేవి....
నేడు తినే కంచం నుంచి దాంట్లోకి ప్లాస్టిక్ బియ్యం
తో సహా అక్కడినుంచే...
ఇది మనం సాధించిన పురోగతా............?
లేక మనకు మనం తెచ్చుకున్న అధోగతా....?
ఈ పోస్ట్ కి మనకి సంబంధం ఏంటిలే అనుకోకు...
ఇలా ఉన్న వాళ్ళ మధ్యలోనే కదా మనం
బతుకుతోంది... కాస్త ఆలోచించండి మీ మంచికే !











## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయడానికి పది రోజులు చాలు కోర్టు తీర్పు మేరకు లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహిస్తాం 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ కమిట్మెంట్ నిరూపించుకున్నాం మా చిత్తశుద్ధిని ఎవరూ ప్రశ్నించలేరు మా పోరాటం కేంద్రంపై కాబట్టి జంతర్ మంతర్ వద్ద మా గొంతు వినిపించాం కేసీఆర్ ఆర్డినెన్స్ తెచ్చారు కాబట్టి సవరించిన ముసాయిదా గవర్నర్ కి పంపాం మోదీ చేతుల్లోనే బీసీ రిజర్వేషన్ నిర్ణయం ఉంది రాష్ట్రపతికి రాజకీయాలకు సంబంధం లేదు మోదీ చేతుల్లో రాష్ట్రపతి ఉన్నారా అదైనా చెప్పండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## ఢిల్లీ ధర్నా చౌక్ నుండి మంత్రి సీతక్క

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

ఎవరెంతో వారికంత అనే రాహుల్ గాంధీ ఇచ్చిన నినాదంతో, అగ్రకుల రెడ్డి సామాజిక వర్గాల నుండి వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణగారిన వర్గాలకుతోడుగా బీసీ రిజర్వేషన్స్ ను ముందుకు తీసుకువెళ్తున్నందుకు ధన్యవాదాలు బీజేపీ పార్టీ అక్కడ తెలంగాణ గల్లీలలో మెప్పు కోసం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లులకు సంపూర్ణ మద్దతు ఇచ్చారు. అదే బీజేపీ పార్టీ ఆ బీజేపీ ఎంపి లకు ఢిల్లీలో ఆ బిల్లులను ఆమోదింపజేసే బాధ్యత లేదా? వారు అసెంబ్లీలో మద్దతు ఇచ్చింది గల్లీ రాజకీయాల కోసం, బీసీ ఆత్మగౌరవం హక్కులు వారికొద్దు. ఓట్ల కోసం కులాల మధ్య, వర్గాల మధ్య విభజన చేయడమే తప్ప, సామాజిక న్యాయం కోసం ఎపుడు ఆ పార్టీ పని చేయదు మోదీ పుట్టిన గుజరాత్ లో మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర్ ప్రదేశ్ లో కూడా ముస్లింలు బీసీ లుగా పరిగణింప బడుతున్నారు, ఈ విషయం కొత్త విషయం ఎం కాదు. ఏ ఒక్క ముస్లిం వర్గాన్ని కూడా కొత్తగా చేర్చింది లేదు, తీసేసింది లేదు. మోదీ నరనరాన బీసీ, అట్టడుగు వర్గాల వ్యతిరేక భావజాలం ఉంది. ఆయన పీఎంఓ లో బీసీ లకు అట్టాడుకు వర్గాలకు చెందిన అధికారులు లేరు. ఐఐటీ, ఐఐఎం లలో రిజర్వేషన్స్ కావాలి అంటే, క్వాలిటీ ఎడ్యుకేషన్ కి రిజర్వేషన్ పనికి రాదు అని చెప్పారు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో బీసీలకి కులవృత్తులు మీద కూడా ఆధారపడే పరిస్థితి లేదు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించాల్సిన అవసరం ఉంది. బీసీలను వ్యతిరేకించే బీజేపీ ని ఊర్లలోకి రాకుండా తరిమి కొట్టాలి. కేంద్రంలో బీజేపీ ఎంపీలు బీసీ బిల్లును పాస్ చేయాలి బీజేపీకి బీసీ ఓట్లు కావాలి తప్ప వారి



హక్కులు, ఆత్మగౌరవం పట్టవు గల్లీలో బీజేపీ నేతలు ధర్నాలు చేయడం దేనికి దమ్ముంటే డిల్లీలో బీజేపీ నేతలు దర్నాలు చేయాలి ప్రజల మధ్య విభజన తెచ్చి పబ్బం గడుపుకోవడమే బీజేపీ పని వారి బీసీలు, అట్టడుగు వర్గాల ప్రజలు అంటే గిట్టదు సామాజిక న్యాయానికి బీజేపీ వ్యతిరేకం మోడి సొంత రాష్ట్రం గుజరాత్ లో, ప్రాతినిధ్యం వహిస్తున్న యూపీలో పేద ముస్లింలు బీసీలో ఉన్నారు తరతరాలుగా వెనకబడ్డ ముస్లింలను బీసీలుగా పరిగణిస్తున్నాం తప్ప కొత్తగా ముస్లిం కులాలను బీసీల్లో చేర్చలేదు మోడి పేరకే బీసీ..ఆయన డీఎన్ ఏలో బీసీ వ్యతిరేక భావజాలం ఉంది రాహుల్ గాంధీ యుగ పురుషుడు..అందుకే బీసీలకు రిజర్వేషన్లు పెరగాలి అని పాదయాత్ర చేశారు సాంకేతిక యుగంలో బీసీ కులవృత్తులకు ఉపాధి కరువయ్యింది అందుకే జనాభా వెనకబాటు ప్రాతిపదికన బీసీలకు బీజేపీ రిజర్వేషన్లు పెంచాలి లేకపోతే బీజేపీకి పుట్టగతులు ఉండవు

## ఎమ్మెల్సీ దండే విఠల్ కి రాఖీ కట్టి సోదర భావం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

అన్నాచెల్లెళ్లు లేదా అక్కాతమ్ముళ్ల మధ్యన ప్రేమానురాగాలకు సూచకంగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా నేడు దేశ రాజధాని ఢిల్లీ లో గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్కి రాఖీ కట్టరు. ఈ సందర్భంగా రాఖీ కట్టి సోదర భావాన్ని వ్యక్తంచేసిన సీతక్క కి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రక్షా బంధన్ ప్రేమ, శ్రద్ధ మరియు గౌరవం యొక్క అసమానమైన బంధాన్ని సూచిస్తుంది అని రాఖీ పండుగ (రక్షా బంధన్) సార్వత్రిక సోదరభావం మరియు సోదరీమణుల అంతర్గత సందేశాన్ని తెలియజేస్తుంది అన్నారు. అందువల్ల రాఖీ పండుగ సామాజిక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన సందేశాన్ని తెలియజేస్తుంది, ఇది సానుకూల లక్షణాలను పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని, ఆలోచన, మాట మరియు చేతలలో స్వచ్ఛతను నొక్కి చెబుతుంది అని అన్నారు.

## రేవంత్‌కు గోల్డెన్ చాన్స్ !

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పుడు పార్టీపై పెంచుకునే అద్భుతమైన అవకాశం వచ్చింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటికీ హైకమాండ్ ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేదు. పార్టీ, ప్రభుత్వంలో తీసుకునే నిర్ణయాలపై ఎప్పటికప్పుడు నియంత్రణలు విధిస్తూ వచ్చింది. ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డి తన చుట్టూ హైకమాండ్ కట్టేసిన సంకెళ్లను మెల్లగా వదిలించుకుంటూ వస్తున్నారు. కాంగ్రెస్ సంస్కృతిని అర్థం చేసుకుని ఆ పార్టీ హైకమాండ్ కు బహిరంగ విధేయత ప్రకటిస్తూ.. మరో వైపు రాష్ట్రంలో తన గ్రిప్ పెంచుకునేందుకు వ్యూహాత్మకంగా వ్యవరిస్తున్నారు. ఇప్పుడు పార్టీపై పట్టు సాధించే మరో అవకాశం రాజగోపాల్ రెడ్డి రూపంలో వచ్చింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడితే రెబల్ ముద్ర వేసి.. బలవంతుడని అనుకుంటారని రాజగోపాల్ రెడ్డి అనుకుంటున్నారు. ముఖ్యమంత్రిని టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతీ విషయాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఆయనను ఉపేక్షిస్తే.. ఇతరులూ బయలుదేరుతారు. రేవంత్ ను వ్యతిరేకించే వారికి హైకమాండ్ సపోర్టు లభిస్తుందన్న అభిప్రాయం పెరుగుతుంది. ఇలాంటి సమయంలో పార్టీ కేంద్ర నాయకత్వం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా.. క్రమశిక్షణ ఉల్లంఘిస్తున్నందుకు రాజకీయ జీవితం ముగిసిపోయే చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇతరులు రెబల్ గా మారాలన్న ఆలోచనకు రారు.

**హైకమాండ్ దృష్టికి రాజగోపాల్ వ్యవహారం**

హైకమాండ్ దృష్టికి రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని రేవంత్ రెడ్డి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ద్వారా ఆయన పని పూర్తి చేయడానికి సన్నాహాలు



చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కోమటిరెడ్డి బ్రదర్స్ ఎలా వ్యవహరించారు, మునుగోడు ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించారు.. ఎన్నికలకు ముందు ఏం చేశారు.. ఎన్నికప్పుడు ఏం చేశారో అన్ని వివరాలతో హైకమాండ్ కు నివేదికలు పంపారని తెలుస్తోంది. ఇప్పుడు మళ్లీ పార్టీ పై కుట్ర చేస్తున్నారని రాజగోపాల్ రెడ్డి లాంటివారిని ఉపేక్షిస్తే.. పార్టీకి పట్టిన చెదలును నిర్లక్ష్యం చేసినట్లేనన్న అభిప్రాయం హైకమాండ్ కు పంపుతున్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చిన డీకే శివకుమార్ ను..రాజగోపాల్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గట్టి హెచ్చరికలు ఇచ్చారని చెబుతున్నారు.

**చర్యలు తీసుకుంటేనే రేవంత్ కు మరింత విధేయత**

రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని రాజకీయంగా డీల్ చేయకపోతే చాలా మంది బయటకు వస్తారు. అనిరుధ్ రెడ్డి లాంటి వాళ్లు ఇప్పటికే ఇలాంటి అవకాశాల్ని టెస్టింగ్ చేశారు.

## ఈ నెల 15 నుంచి ఏపీలో స్త్రీశక్తి పథకం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

నేత మగ్గాలకు 200 యూనిట్లు..మరమగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ త్వరలో నేతన్నలకు రూ.25వేలు సెలూన్లకుఉచిత విద్యుత్‌మరో 50 యూనిట్ల పెంపు

## అరుంధతీరాయ్ బుక్ సహా 25 పుస్తకాలపై నిషేధం

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ విషయంలో వాస్తవాలు, కేంద్రంలోని మోడీ సర్కారు వ్యవహరించిన తీరుకు సంబంధించిన అంశాలు బయటకు రాకుండా అక్కడి అధికార యంత్రాంగం 25 పుస్తకాలపై నిషేధం విధించింది. ఈ మేరకు జమ్ముకాశ్మీర్ హెూం శాఖ ఆదేశాలు జారీ చేసింది. నిషేధానికి గురైన వాటిలో ప్రముఖ రచయిత్రి, సామాజిక కార్యకర్త అరుంధతిరాయ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయవాది, రాజ్యాంగ నిపుణులు ఎజి నూరానీ రాసిన పుస్తకాలూ ఉన్నాయి. తప్పుడు కథనాలను ప్రోత్సహించటం, వేర్పాటువాదాన్ని ప్రేరేపించటం వంటి ఆరోపణలు ఈ పుస్తకాలపై ఉన్నాయని, అందుకే వీటిని 'జప్తు' చేశామని వెల్లడించింది.

## వర్కూర్. గ్రామంలో 10 లక్షల నిధులతో.నూతన కాలువ పనుల ప్రారంభం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూర్ మండలంలోని వర్కూర్. లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరైన సైడ్ కాలువ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. ఈ పనులకు మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో రూ. 10 లక్షల నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న మంత్రికి నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు.


## కారు గుర్తును పోలినవి దాదాపు 8, 9 సింబల్స్ ఉన్నాయి కేటీఆర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

2019 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో మా పార్టీ 5 వేల ఓట్లతో ఓడిపోయింది.. కానీ మా కారు గుర్తును పోలిన రోడ్ రోలర్ గుర్తుకు ప్రచారం చేయకుండానే 27 వేల ఓట్లు వచ్చాయి ఇలా మా పార్టీకి ఎన్నో సార్లు ఇలా జరిగింది.. ఇలా కొన్న జరిగిన ఎన్నికల్లో కూడా 14 సీట్లు 6 వేల ఓట్లతో ఓడిపోయాము ఇవన్నీ ఈసీ వాళ్లకు వివరించాము – కేటీఆర్

## ఫోన్ ట్యాపింగ్ కేసు రంగంలోకి కేంద్రం!



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం జరిగింది. ఫోన్ ట్యాపింగ్ను జాతీయ అంశంగా బీజేపీ పరిగణిస్తుండటంతో కేంద్ర హెూంశాఖ అధికారులు హైదరాబాద్కు వచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అధికారులతో చర్చిస్తున్నారు. ఈ భేటీలో ఏపీ, తెలంగాణకు చెందిన పోలీస్ ఉన్నతాధికారులు, , సిట్, కౌంటర్ ఇంటిలిజెన్స్ అధికారులు పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయంలో బండి సంజయ్ ఫోను కూడా టాప్ చేసిన సంగతి తెలిసిందే....

## బిజెపి పార్టీ రథసారథి సీనియర్ నాయకులు దోమడుగు రమేష్ ముదిరాజ్ అన్న ఇక లేడు



**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 7**

వింటే ఎంతో బాధ కలుగుతుంది, వారి అకాల మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని భావిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సర్వేజనా సుఖినోభవంతు సర్వలోకపాత్రస్తు ఓం శాంతి ఓం శాంత ఈ బాధాకరమైన విషయంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఆయన లేని లోటు పార్టీకి చాలా బాధాకరమైన విషయమని బాధపడడం జరిగింది అన్న కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలతో అష్టోరియాలతో సుఖ సంతోషాలతో భౌతిక ధైర్యాన్ని ఇవ్వాలి అని భగవంతుని కోరుకుంటూ ప్రార్థిస్తూనన

## ట్రంప్ పుండు మీద కారం చల్లుతున్నరు ఆగస్ట్లో ఇండియా పర్యటనకు పుతిన్ బి




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**


న్యూ ఢిల్లీ: భారత్–రష్యా స్నేహ బంధాన్ని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత హెచ్చరించిన భారత్ రష్యాతో ఫ్రెండ్?షిప్? కొనసాగిస్తుండటాన్ని తట్టుకోలేకపోతున్నా ట్రంప్.. ఇండియాపై వాణిజ్య సుంకాలు విధిస్తూ శునకానందం పొందుతున్నారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తోందన్న నెపంతో ఇప్పటికే ఇండియాపై 50 శాతం ట్రారిఫ్?లు విధించారు. ట్రంప్ భారత్?పై ఏకపక్షంగా సుంకాలు విధిస్తుండటంతో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు రానున్నారు. 2025 ఆగస్ట్?లో పుతిన్ ఇండియాలో పర్యటించనున్నారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ఆగస్ట్?లో పుతిన్ ఇండియాకు వస్తారని చెప్పిన అజిత్ దోవల్.. ఏ తేదీల్లో వస్తాడనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే.. ఇంటర్ఫ్యాక్స్ వార్తా సంస్థ మాత్రం ఆగస్టు చివరిలో పుతిన్ ఇండియా పర్యటనకు వెళ్తాడని పేర్కొంది. 2022లో రష్యా–ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత ఇదే పుతిన్ తొలి భారత పర్యటన. ఓ వైపు రష్యాతో వాణిజ్య సంబంధాలు తెంచుకోవాలని ట్రంప్ హెచ్చరిస్తుంటే.. మరోవైపు పుతిన్ భారత పర్యటనకు రావడం ప్రపంచదేశాల్లో చర్చనీయాంశంగా మారింది. పుతిన్ భారత పర్యటనపై అమెరికా ఏ విధంగా రియాక్ట్ అవుతుందో చూడాలి.

భారత్పై 24 గంటల్లో మరిన్ని అదనపు సుంకాలు విధిస్తానన్న అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేసిన విషయం తెలిసిందే. భారత్?పై మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. తొలుత 2025, జూలై 30న ఇండియాపై 25 శాతం టారిఫ్స్ విధించిన ట్రంప్.. 2025, ఆగస్ట్ 6న మరో 25 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు 2025, ఆగస్ట్ 27వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి.

తాజా సుంకాలతో భారత్పై మొత్తం 50 శాతం టారిఫ్లు విధించింది అమెరికా. భారతపై 50 శాతం టారిఫ్లు విధిస్తూ బుధవారం (ఆగస్ట్ 6) కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు ట్రంప్. దీంతో ఇప్పటి నుంచి అమెరికాలో భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు అమలు కానున్నాయి. అమెరికా హెచ్చరించినప్పటికీ రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలు చేస్తుండటంతోనే ట్రంప్ భారత్?పై అదనపు సుంకాలు విధించారని వైట్ హౌజ్ ధృవీకరించింది.

## గాలిలో ఆగిపోయిన గల్ఫ్ కార్మికుని గుండె

జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 7 జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాముల శ్రీధర్ గత కొన్ని సంవత్సరాలుగా గల్ఫ్ లో జీవనం కొనసాగించగా నిన్న దమము నుండి హైదరాబాద్ కు వస్తుండగా మార్గమధ్యంలోనే విమానంలో నే శ్వాస ఆడటం లేదని సిబ్బందితో తెలియ జేయగా విమానన్ని వెంటనే ముంబై అత్యవసర ల్యాండింగ్ చేయడం జరిగింది.,వెంటనే స్పందించిన డాక్టర్లు సిబ్బంది అతనికి సిపిఆర్ చేయగా ఎలాంటి చలనం లేకపోవడంతో మరణించాడానీ తెలియజేయడం జరిగింది.మృతునికి భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.




## రాజగోపాల్రెడ్డిపై క్రమశిక్షణ చర్యలు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి పార్టీ అంతర్గత వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడటం సరికాదన్నారు. ఇటువంటి అంశాలను పార్టీ హైకమాండ్ పరిష్కరిస్తుందని చెప్పారు. రాజగోపాల్ రెడ్డితో గురువారం భేటీ అయ్యి, సమస్యను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని తెలిపారు.

## భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కీసర, ఘట్కేసర్ మండలాలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:– భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కీసర, ఘట్కేసర్ మండలాలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. పరిష్కారానికి అవసరమైన సలహాలను సూచనలను అధికారులకు అందించారు.

సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను తీసుకున్న చర్యలను అదనపు కలెక్టరు పరిశీలించారు....

## నేను నీకు రక్ష.నువ్వు నాకు రక్ష.మనమంతా దేశానికి రక్ష

**ముడుమాల్ ప్రభుత్వ పాఠశాలలో. ఘనంగా సామూహిక రక్ష బంధన్ వేడుకలు**





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కృష్ణా మండలం.ఒకరికొకరు రాఖీలు కట్టుకున్న విద్యార్థులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాలలో ఉదయం ప్రార్థన సమయంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ దండు శేఖర్ ఆధ్వర్యంలో సామూహిక రక్ష బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విశ్వంలో ఎక్కడా లేని సంస్కృతి సంప్రదాయాలక ు,ప్రేమానురాగాలకు, కుటుంబ విలువలకు మన భారతదేశం నిలయం అని, మన మాతృభూమి గొప్పదనం విద్యార్థులంతా చిన్నతనం నుండే తెలుకోని, అలవరచుకోని ఆచరించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టకొని నేను నీకు రక్ష–నువ్వు నాకు రక్ష–మనమంతా దేశానికి రక్ష అని ప్రతిజ్ఞ పూనారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి రవికుమార్,ఆస్మా నిషాత్, జ్యోతి, పాఠశాల సిబ్బంది యండి సోఫీ, శివమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

## 12 ఆగస్టు నుండి 21 వరకు గ్రేటర్ లో తీజ్ ఉత్సవాలు.





హనుమకొండ జిల్లా ఆగస్టు, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:– తీజ్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి. మాజీ ఎంపీ సీతారాం నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ జెడిఎ ధర్మనాయక్.. కమిటీ సభ్యులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ. హన్మకొండ , ఆగస్టు 7: గ్రేటర్ వరంగల్లో ఈనెల 12 నుండి తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. గురువారము హనుమకొండలోని గిరిజన భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తీజ్ తేదీల ల పోస్టర్ను రిటైర్డ్ జెడిఎ జాటోతు ధర్మనాయక్ , నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ.. 12.8.2025 మంగళవారం రోజున గోధుమలు నానబెట్టుట 13.8.2025 బుధవారం రోజున గోధుమ లను బుట్టలో విత్తడం 14.8.2025 గురువారంరోజున బోరడి తీజ్ 15.8.2025 నుండి 16,17,18 వరకూ రోజువారి కార్యక్రమాలు. 19.8.2025 మంగళ వారం ధమోలీ తీజ్ 20.8.2925 బుధవారం రోజున గణ్ గోర్ తీజ్ , 21.8.2025 గురువారం రోజున (కడావ్, సేవాలాల్ మహారాజ్ భోగ్, మేరమ యాడిన బోకడేరో పూజ) తీజ్ పండుగ వేడుకను నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీజ్ పండుగ పురస్కరించుకొని సెలవు దినంగా ప్రకటించాలని, రాష్ట్ర పండుగగా తీ జ్ ను గుర్తించాలని అలాగే తమ సంస్కృతి సంప్రదాయ వేడుకలు గిరిజన భవన్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఈ వేడుకకు రాష్ట్రంలోని అన్ని రంగాల్లో ఉన్న ప్రముఖులను ఆహ్వానిస్తున్నామని , గ్రేటర్ లోని గోర్ బంజారా లందరూ 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రతిరోజు జరిగే ఉత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు వినోద్ లోక్ నాయక్, గుగులోతు రాజు నాయక్, మాలోతు నాను నాయక్ బాదావత్ బాలాజీ నాయక్, కేలోతు బిక్షపతి, భూఖ్య రాజు నాయక్, డాక్టర్ మాలోతు చందు నాయక్, బోడ నరసింహ నాయక్, ధరావత్ కిషన్ నాయక్, దుంగ్రోత్ కిషోర్ , భూక్య భద్ర, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు..

## తపాలా జీవిత బీమా ధారుడి అకాల మరణానంతరం అతని కుటుంబానికి ఆ బీమా మొత్తాన్ని అందజేసి భరోసా నింపిన సంఘటన అందుకుతండ గ్రామం చిట్యాల మండలం లో చోటుచేసుకుంది....







భూపాల్ పల్లి జిల్లా ఆగస్టు 7 న్యూస్ తపాలా జీవిత బీమా ధారుడి అకాల మరణానంతరం అతని కుటుంబానికి ఆ బీమా మొత్తాన్ని అందజేసి భరోసా నింపిన సంఘటన అందుకుతండ గ్రామం చిట్యాల మండలం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అజ్మీర రమేష్ చిట్యాల పోస్ట్ ఆఫీస్ లో రెండు లక్షల రూపాయలకు గ్రామీణ తపాలా జీవిత బీమా ను నెల ప్రీమియం రూ.1720/ రూపాయలకు కొనుగోలు చేశారు. భీమా దారుడు 11 నెలల ప్రీమియం కట్టిన తర్వాత దురదృష్టవశాత్తు మరణించారు. భీమా దారుని మరణానంతరం వారి కుటుంబం పాలసీని క్లైమ్ చేయగా అట్టి పాలసీ బీమా మొత్తం రూపాయలు 209600 లబ్ధిదారుడు అజ్మీర శ్రీలత గారికి హనుమకొండ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ వి హనుమంతు అందించారు. ఈ కార్యక్రమంలో జీవిత బీమా కలిగి ఉండడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ జీవిత బీమా ను కలిగి ఉండాలని తపాలా శాఖలో అతి తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్తో కూడినపాలసీలను ప్రజలు పొంది సద్వినియోగపరుచుకోవాలనిబీమాను పొంది తమ కుటుంబానికి భరోసానివ్వాలని హనుమకొండ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీ హనుమంతు గారు ప్రజలకు సూచించారు....

## అక్టోబర్లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ

సత్తెనపల్లి : ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభ సత్తెనపల్లి పట్టణంలో అక్టోబర్ 6, 7 తేదీల్లో జరుగుతాయని సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కట్టా శివదుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణ తెలిపారు. ఈ మేరకు 51 మందితో ఆహ్వానం సంఘం శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటైంది. ఆహ్వాన సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కట్ట శివదుర్గారావు, పిల్లలమర్రి బాలకృష్ణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఎ.వీరబ్రహ్మం అధ్యక్షత వహించారు. బాలకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న చేనేత వ్యతిరేక విధానాలతో రాష్ట్రంలో చేనేత కార్మికుల స్థితిగతులు మరింత దుర్భరంగా ఉన్నాయని అన్నారు. పవర్ లూమ్స్ అధికంగా రావడంతో చేనేత కార్మికులకు చాలీచాలని వేతనాలతో బతకాల్సి వస్తోందని, ధర్మవరంలో అధునాతన యంత్రాల వల్ల చేనేత కుటుంబాలు పనులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి, చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, ప్రతి చేనేత కార్మికునికి నేతన్న నేస్తం అమలు చేయాలని కోరారు. చేనేత రంగ పరిరక్షణకు11 రకాల రిజర్వేషన్లు అమలతోపాటు వాటిని ఉల్లంఘించిన పవర్లూమ్ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ఇఖర్ రాజీనామా చేయడంతో ఈరోజు ఉప రాష్ట్రపతి ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఆగస్టు 21 నామినేషన్లకు చివరి తేదీ కాగా, సెప్టెంబర్ 9న పోలింగ్, ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్లమెంట్లోని ఉభయ సభల సభ్యులు మాత్రమే ఓటు వేస్తారు. రాష్ట్రాల శాసనసభసభ్యులకు ఓటు హక్కు ఉండదు.

# హరీష్ అన్న నేతృత్వంలో రైతు మహా ధర్నా బి ఆర్ ఎస్ పార్టీ జంగ్ సైరన్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్ట్ 7**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై చేస్తున్న అవమానాలు, నిర్లక్ష్యం, మరియు మోసాలపై బీఆర్ఎస్ పార్టీ సున్నితంగా స్పందించకుండా, గట్టిగా నిరసన తెలుపుతోంది. తొలగించబడిన బోనస్ పథకాలు, అసంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసాలో కోతలు, రైతులపై పెట్టబడిన భారంలు ు ఇవన్నీ రైతు వర్గాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. దీంతో, రైతుల గోడులు ప్రభుత్వానికి వినిపించేలా, బీఆర్ఎస్ నేతృత్వంలో ధర్నా నిర్వహించబడుతోంది.

హరీష్ రావు నేతృత్వంలో జరిగిన మహాధర్నా

తెలంగాణ రైతుకు నిజమైన మిత్రుడు, శ్రేయోభిలాషి అయిన హరీష్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, రైతుల హక్కుల కోసం గొంతెత్తారు.

ఆయన మాట్లాడుతూ – "రైతన్నను మోసం చేసిన ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఇది. రైతు పై మోసం జరిగితే, రాష్ట్రం నష్టపోతుంది," అని అన్నారు.

బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు చేసిన ముఖ్యమైన సంక్షేమ పథకాలు:

1. రైతుబంధు
ప్రతి సీజన్‌కు రూ. 5,000 ఎకరాకు, ఏటా రూ. 10,000 నేరుగా రైతు ఖాతాలో జమ.
2. రైతు బీమా
ఒక్క రైతు మృతి చెందితే ఆయన కుటుంబానికి ?5 లక్షల బీమా రక్షణ.
3. మిషన్ కాకతీయ
చెరువుల పునరుద్ధరణ ద్వారా నీటి నిల్వలు పెంపు.
4. మిషన్ భగీరథ
సాగు నీటి కోసం ఇంటింటికీ మంచినీటి సరఫరా.
5. కాళేశ్వరం ప్రాజెక్ట్
ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీటి లబ్ధి.
6. 24 గంటల ఉచిత విద్యుత్
దేశంలోనే తొలి రాష్ట్రంగా నిరంతర విద్యుత్.
7. కృషి సంక్షేమ బోర్డు
రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటైన బోర్డు

బి ఆర్ ఎస్ పార్టీ రైతుల వెంటే నిలబడుతుంది:

ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రైతులు మరల పడిపోతున్నారు – నాటి రోజుల కంటే దారుణంగా. హామీలు ఇచ్చి మోసం చేస్తున్నారు. దీనిపై బీఆర్ఎస్ ఉద్యమాన్ని మళ్లీ ప్రారంభించింది. హరీష్ రావు గారి నాయకత్వంలో రైతుల గళానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది. రైతన్నలందరికీ పిలుపు: మీ హక్కుల కోసం, మీ న్యాయం కోసం ఈ మహాధర్నాలో భాగస్వాములవ్వండి! రైతు రక్షణ – బీఆర్ఎస్ లక్ష్యం!

# రోజు భార్య పేకాట ఆడుతుందని పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

వైజాగ్ లిత్ నగర్‌లో గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు భర్త ఫిర్యాదుతో పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకొని రూ.22 వేలు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

# సచివాలయం ఉద్యోగిని కిడ్నాప్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

ఆంధ్రప్రదేశ్ ,అల్లూరి సీతారామరాజు జిల్లా లోని దేవీపట్నంలో పట్టపగలే షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. సచివాలయం ఉద్యోగిని సౌమ్యను నలుగురు దుండగులు మాస్కులు ధరించి కార్యాలయం నుంచి ఇన్నోవా కారులో బలవంతంగా ఎక్కించు కొని తీసుకెళ్లారు. అక్కడే ఉన్న ఓ వ్యక్తి దీనిని వీడియో తీసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అడ్డుకోబోయిన వైస్ సర్పంచ్ వెంకన్న దొరను కత్తులతో బెదిరించి మరీ మహిళా ఉద్యోగిని కిడ్నాప్ చేశారు.

# ఏసీబీ కి చిక్కిన అలంపూర్ ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడు



**జోగులాంబ గద్వాల జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 7**

యంబుక్ మెజర్మెంట్ చేయడానికి కాంట్రాక్టర్ నుండి 11,000/- రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఇరిగేషన్ డిఈ శ్రీకాంత్ నాయుడు.

# ఉండవల్లి నివాసములో మంత్రివర్గ ఉప సంఘం ఆధ్వర్యంలో తొలి సమీక్ష సమావేశం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

విశాఖలో ఈ ఏడాది నవంబర్ 14,15 తేదీల్లో సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సు-2025 నిర్వహణకు సంబంధించి ఉండవల్లి నివాసంలో మంత్రివర్గ ఉపసంఘం ఆధ్వర్యంలో తొలి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహణ కోసం చేపట్టనున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. 'ఆంధ్రా ఈజ్ బ్యాక్' అనే విధంగా సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహించాలి. ప్రపంచ నలుమూలల నుంచి పెట్టుబడులు ఆకర్షించే విధంగా సదస్సును విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంతివర్గ ఉపసంఘం ఆదేశించడం జరిగింది

# ఆదివాసీ దినోత్సవ వేడుకలు

గుమ్మలక్ష్మీపురం:**నివాస్ న్యూస్ ప్రతినిధి** తరతరాల నుంచి వస్తున్న ఆదివాసీల గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఆదివాసీ దినోత్సవ వేడుకలను మండలంలోని పి.ఆమిటి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు గురువారం నిర్వహించారు. గిరిజనుల కళలు, ఆచార వ్యవహారాలు, కట్టు బొట్టు ప్రతిబింబించేలా విద్యార్థుల వేషధారణ ఎంతగానో ఆకట్టుకుంది. ఆనాడు ఆదివాసీల హక్కులు, చట్టాల కోసం బ్రిటీష్ వారితో పోరాడిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు, బిరస ముండా, ఆదివాసీ అడవి తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గిరిజనుల హక్కులు, చట్టాలు, సంస్కృతి పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు చేస్తూ జాతి గౌరవాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి కషి చేయాలని పిలుపునిచ్చారు.

# "ఏఐ తో ఉద్యోగాల ఊసుండదా..?

## కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు మోసం జరుగుతోందా..?"

## - చుంచు కుమార్- ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 7:**

సిండికేట్ యాజమాన్యాల 'కృత్రిమ బూమ్'ు లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ, ఉద్యోగ అవకాశాల లేని కోర్సులను "భవిష్యత్తు కెరీర్"గా ప్యాకేజ్ చేస్తున్న ప్రైవేట్ కళాశాలలు!

సి ఎస్ ఈ పై ప్రత్యేక కథనం :



కృత్రిమ మేధస్సు ( ఏ ఐ) ఆధిపత్యాన్ని పురస్కరించుకుని, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి ఎస్ ఈ ) కోర్సులకు ఒక "కృత్రిమ భూమ్"ను సృష్టించి, వాస్తవాలను దాచిపెట్టి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తోంది ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల సిండికేట్ యాజమాన్యం. ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉన్నప్పటికీ, మార్కెట్లో డిమాండ్ ఉన్నట్టు చిత్రీకరించడం వల్ల వేలాది మంది విద్యార్థులు మోసపోతున్నారు. వీరి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది.

అభివృద్ధి చేయదలచిన ముఖ్య అంశాల విశ్లేషణ:

1. ఐటీ పరిశ్రమలో ఉద్యోగాల తగ్గుదల– నిజాలు ఏంటి?

ఏఐ, ఆటోమేషన్ వలన ప్రాథమిక లెవల్ జాబ్స్ ( జాబ్స్ కోడింగ్ , టెక్ సపోర్ట్ , టెస్టింగ్ జాబ్స్) తగ్గిపోతున్నాయి. నాస్కం లింక్డ్ ఇన్ ఇండెడ్, లాంటి సంస్థల నివేదికలు ప్రకారం, 2022–2025 మధ్యలో 25% ఎంట్రీ లెవెల్ జాబ్స్ పూర్తిగా ఆటోమేటెడ్ అయ్యే అవకాశం ఉంది.

2. కళాశాలల ప్రచారం – వాస్తవ పరిస్థితులు:

"100% ప్లేస్మెంట్ గ్యారెంటీ", "టాప్ ఎం ఎన్ సి కంపెనీలతో టైప్-అప్", " ఏఐ ఎక్స్పర్ట్ ఫ్యాకల్టీ ఫ్రం సిలికాన్ వ్యాలీ " వంటి వాక్యాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. కానీ గ్రాడ్యుయేషన్ పూర్తయ్యే నాటికి విద్యార్థులకు కనీసం ఇంటర్వ్యూ ఛాన్స్ కూడా లభించడం లేదు.

3. ఫేక్ ప్లేస్మెంట్స్ – డిజిటల్ మాయాజాలం:

బోగస్ కంపెనీలు, నకిలీ లెటర్ ఆఫ్ ఇంటెంట్, కాలేజ్ క్యాంపస్‌లో ఫోటోలు తీసి సోషల్ మీడియాలో ప్రచారం చేయడం లాంటి మోసపూరిత చర్యలతో తల్లిదండ్రులు, విద్యార్థులను మోసం చేస్తున్నారు. కొన్నిచోట్ల తమ సొంత కంపెనీలను ఓపెన్ చేసి విద్యార్థుల ప్లేస్మెంట్‌లాగా చూపిస్తున్నారు.

4. తల్లిదండ్రులు, విద్యార్థుల మోసపోవడం:

ఏఐ పేరు చెప్పి మూడేళ్ల కోర్సులకు రూ. 3 లక్షల నుండి రూ. 10 లక్షల వరకూ ఫీజులు వసూలవుతున్నాయి. కానీ అవార్డ్ వచ్చిన జాబ్ అంటే – ఇంటర్న్‌షిప్ పేరిట నెలకు రూ. 5,000 కంటే తక్కువ స్టైపెండ్.

5. నియంత్రణ సంస్థల వైఫల్యం – ఎవరు కంట్రోల్ చేస్తారు?

ఏఐసిటిఈ, యు జి సి నిబంధనలను మరియు రాష్ట్ర టెక్నికల్ యూనివర్సిటీలు కాలేజీల ప్లేస్మెంట్ డేటా నిజమా కాదా అనే దానిపై ఇంకువరకూ ఎలాంటి నిఘా విధానాలు పాటించడం లేదు.

6. ఆటోమేషన్ వల్ల ఉద్యోగాల తగ్గుదల – భవిష్యత్ మరింత ప్రమాదమే!

ఏ ఐ వల్ల ఉత్పత్తితీరులో మార్పులు వచ్చినా, కొత్త ఉద్యోగాలు తక్కువ సంఖ్యలోనే వస్తున్నాయి. అవి కూడా నాన్ టెక్నికల్ జాబ్స్ కాగా, కొత్తగా రాబోయే కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఉద్యోగాలు కోసం అనుభవం, కావలసిన ప్రోగ్రామ్స్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ లాజికల్ స్కిల్స్ అవసరం – ఇవి సాధారణ విద్యార్థుల పరిధిలో ఉండవు.

7. విద్యార్థుల ఆవేదన – 'చదివింది సి ఎస్ ఈ, చేసినది నిరుద్యోగం':

చాలా మంది విద్యార్థులు బీటెక్ పూర్తయ్యాక, డెలివరీ బాయ్, కాల్ సెంటర్ సెంటర్, బ్యాంక్ డి ఎస్ ఏ లాంటి ఉద్యోగాలకే పరిమితమవుతున్నారు. హైఫ్లో చేరినా, రిజల్ట్ మాత్రం జీరో.

ఈ "ఏఐ" ప్యాకేజింగ్ ఒక పెద్ద మాయాజాలం. వాస్తవికతకు దూరంగా ఉన్న ఈ 'బూమ్' విద్యార్థుల జీవితాలను దెబ్బతీస్తోంది. ప్రభుత్వం, విద్యా నియంత్రణ సంస్థలు దీనిపై వెంటనే దృష్టి సారించాలి. తల్లిదండ్రులు కూడా ప్రచారం చూసి ఎంచుకోకుండా, మార్కెట్లో డిమాండ్ ఉన్న, ప్రాక్టికల్ స్కిల్స్ నేర్పే కోర్సులపైనే దృష్టి పెట్టాలి.

# కేసీఆర్ కోసం తెలంగాణ సమాజం వెయిటింగ్?

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఫామ్ హౌస్ నుంచి ఎప్పుడు బయటకు వస్తారు? ప్రజలను ఉద్దేశించి ఎప్పుడు మాట్లాడతారు? ఇదీ.. తెలంగాణలోని పట్టణాల నుంచి గ్రామాల వరకు కూడా వినిపిస్తున్న మాట. ఈ వ్యవహారంపైనే పెద్ద ఎత్తున చర్చ కూడా సాగుతోంది. దీనికి ప్రధానంగా నాలుగు కారణాలు కనిపిస్తున్నాయి. ఈ నాలుగు కూడా బీఆర్ఎస్ పార్టీ చుట్టూ గత రెండు మూడు వారాలుగా తీవ్రస్థాయిలో హల్చల్ చేస్తున్న అంశాలే కావడంతో ఇటు ప్రజల్లోనూ.. అటు పార్టీ వర్గాల్లోనూ.. కేసీఆర్ ఎప్పుడు వస్తారు? ఆయా విషయాలపై ఎప్పుడు మాట్లాడతారు? ఏం చెబుతారు? అనే ఉత్కంఠ నెలకొంది.

ఆ నాలుగు ఇవీ..

1) బీఆర్ఎస్ విలీనం: గత కొన్నాళ్లుగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నారని.. దీనికి సంబంధించి గత ఏడాదే ప్రతి పాదన కూడా వచ్చిందనే చర్చ జోరుగా సాగుతోంది. ఈ విషయాన్ని బయటి వారో.. లేక పార్టీ ప్రత్యర్థులో చెప్పి ఉంటే.. ఆ పరిస్థితి వేరేగా ఉండేది. కానీ.. వారితోపాటు.. కేసీఆర్ గారాలపట్టి కవితే.. రెండు మూడు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. తాను జైల్లో ఉన్నప్పుడు.. స్వయంగా తన సోదరుడు కేటీఆరే.. విలీన ప్రతిపాదన చేశారని.. కానీ.. తాను వద్దన్నానని చెప్పారు. ఇక.. తాజాగా పార్టీ నాయకులు కూడా ఇదే మాట వక్కాణిస్తున్నారు. దీంతో అసలు బీఆర్ఎస్ విలీనంపై చర్చ ఎందుకు వచ్చింది? తెరవెనుక ఏం జరిగింది? ఇది నిజమేనా? అనేది.. కేసీఆర్ నోటి నుంచే వినాలని తెలంగాణ సమాజం ఎదురు చూస్తోంది.

2) కవిత వ్యవహారం: తన గారాలపట్టి కవిత.. ఇప్పుడు దూకుడుగా ఉన్నారు. పార్టీలో భాగస్వామ్యం కాదు.. పార్టీనే కావాలని కోరుతున్న కవిత.. అన్నపై అధికారిక.. పరోక్ష యుద్ధమే చేస్తున్నారు. డియర్ డాడీ లేఖ నుంచి ఇప్పటి వరకు ఆమె స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్న విషయం తెలిసిందే. ధర్నాలు చేసినా.. కార్యక్రమాలు చేపట్టినా.. బీఆర్ఎస్ కండువా లేదు. జెండా లేదు. అంతా జాగృతి జెండాలే.. సొంత అజెండాలే. ఈ నేపథ్యంలో కవిత వ్యవహారంపై పార్టీ అధిపతిగా కేసీఆర్ వైఖరి ఏంటి? ఓతండ్రిగా ఆయన నిర్ణయం ఎలా ఉండనుంది గ్రామ జరుగుతున్నచర్చ. దీనిపై కూడా ఆయన ఏం చెబుతారన్న విషయంపై ఆసక్తిగా చెవులు రెక్కించి మరీ చూస్తున్నారు.



3) బీసీ రిజర్వేషన్‌పై వైఖరి: తెలంగాణ ప్రస్తుత ప్రభుత్వం తీసుకువచ్చిన బీసీ రిజర్వేషన్ వ్యవహారం రాజకీయంగా కాక రేపు తోంది. బీజేపీ-కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్ధాలు.. పొలిటికల్ ఫైటింగులు కూడా జరుగుతున్నాయి. మరోవైపు.. దీనిని ప్రతిష్టా త్మకంగా తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేసి.. మోడీపై నిప్పులు చెరిగారు. కీలకమైన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ఈ బిల్లు వ్యవహారం పై ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ అధినేత ఇప్పటి వరకు స్పందించలేదు. దీనికి మద్దతు ఇస్తారా? లేక.. ఇవ్వరా? ఇస్తే.. ఎలా? ఇవ్వకపోతే రీజనేంటి? అనే అంశాలపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా చూస్తు.. బీసీ సంఘాలుకూడా.. అంతే ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి.

4) కాళేశ్వరం రిపోర్టు: ఇక, రాజకీయ దుమారం రేపిన కీలక అంశం.. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక. భారీ ఎత్తున అవినీతి జరిగిందని పేర్కొనడమే కాదు.. నేరుగా మాజీ సీఎం కేసీఆర్ అంతా చేశారని కూడా కమిషన్ తన రిపోర్టు లో పేర్కొన్నట్టు అధికార వర్గాలు చెప్పాయి. దీనిపై అసెంబ్లీలోనూ చర్చిస్తామని.. తర్వాత.. ఏం చేయాలనే దానిపై నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ చెప్పారు. అయితే.. ఈ నివేదికను.. కాంగ్రెస్‌రిపోర్టుగా పేర్కొంటున్నా.. ఇప్పటి వరకు కేసీఆర్ దీనిపై నేరుగా ప్రస్తావించలేదు. మీడియా ముందుకు కూడా రాలేదు. ఈ క్రమంలో అత్యంత కీలకమైన.. ఈ వ్యవహారంపై కేసీఆర్ ఎప్పుడు మాట్లాడతారా? అందరూ ఎదురు చూస్తున్నారు.

# జీవో 117లో సమస్యలను చర్చించి సవరించాం.


**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**



టీచర్ల పనిభారం తగ్గించడానికి రేషనలైజేషన్ చేయాలని నిర్ణయించాం. టీచర్ల బదిలీలపై ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాలేదు. ఏపీ స్టేట్ మీడియా రూల్స్ అక్రిడేషన్ 2025కు ఆమోదం. నెలలో అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తాం.

సోషల్ మీడియాపై పాలసీ తేవాలని సీఎం ఆదేశించారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మావోయిస్టు, ర్యాడికల్ గ్రూప్ ఇండియా సంస్థలపై మరో ఏడాది నిషేధం మంత్రి పార్థసారథి

# మంగళగిరి ఆటోనగర్ లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబు







ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7

వీవర్ శాలలో ఏర్పాటుచేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను పరిశీలించాను. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ప్రసగించాను. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పాను. చేనేత సోదరుల ఆదాయం రెట్టింపు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. చేనేతలకు ఇచ్చిన ప్రతిహామీ ఈ రోజు నిలబెట్టుకున్నాం. మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది.

ఒక్క మంగళగిరి నియోజకవర్గంలోనే 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరి నియోజకవర్గ పద్మశాలీ నాయకులకు రాష్ట్రస్థాయి గుర్తింపు ఇచ్చామని ఈ సందర్భంగా తెలిపాను

# రోడ్డు ప్రమాదం ఒక మహిళ కిడ్నాప్ కేసును బయటపెట్టింది



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7

ఇచ్చిన అప్పు తిరిగి అడిగినందుకు మహిళను కిడ్నాప్ చేసిన దుండగు డు. చేవెళ్ల మండలం ఆలూరు గ్రామానికి చెందిన పద్మజ అనే మహిళను కమ్మెట విజయ్ గౌడ్ కిడ్నాప్ చేశాడు. విజయ్ గౌడ్ పద్మజపై పగ పెంచుకున్నాడు, ఎందుకంటే పద్మజ, ఆమె భర్త బుచ్చయ్య విజయ్ గౌడ్ కు ఇచ్చిన రూ.4 లక్షల అప్పు విషయంలో గొడవ జరిగింది. పద్మజ తన భర్తకు బట్టలు ఇవ్వడానికి ఆశాజ్యోతి ఆసుపత్రికి వెళ్లిన సమయంలో ఈ కిడ్నాప్ జరిగింది. శంషాబాద్‌లోని ఒక ఆసుపత్రి సమీపంలో విజయ్ గౌడ్, వెంకటేష్ మరియు సాయి అనే ముగ్గురు వ్యక్తులు పద్మజ అనే మహిళను ఎర్టిగా కారు (TG07JE8196)లోకి బలవంతంగా అపహరించారు. ఆమె ఆసుపత్రిలో తన భర్తను చూడటానికి వెళ్లి అతని కోసం పండ్లు తీసుకురావడానికి తిరిగి వస్తుండగా ఈ అపహరణ జరిగింది. కదులుతున్న కారు నుండి తప్పించుకునే ప్రయత్నంలో, కొత్వాల్ గూడ సమీపంలోని ఓ ఆర్.ఆర్ .సర్వీస్ రోడ్డులో వాహనం మరొక వాహనాన్ని ఢీకొట్టింది, ఫలితంగా పద్మజ గాయపడింది. శంషాబాద్ పోలీసులు ఆమెను మెరుగైన చికిత్స కోసం అర్కాన్ ఆసుపత్రికి తరలించారు మరియు ఆమె ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు, ఇది ముందస్తు ప్రణ

# రైతుల కోసం ఎంతటి మూల్యమైనా చెల్లిస్తా అమెరికాకు ప్రధాని మోదీ గట్టి కౌంటర్

**భారత ఎగుమతులపై మరో 25 శాతం సుంకం పెంచిన అమెరికా**
**రైతుల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న ప్రధాని మోదీ**
**దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉందన్న ప్రధాని**




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7

దేశ రైతుల ప్రయోజనాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని, వారి కోసం ఎంతటి మూల్యం చెల్లించడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసిన మరుసటి రోజే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రష్యా నుంచి ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు ప్రతీకార చర్యగా భారత ఎగుమతులపై అమెరికా బుధవారం అదనంగా 25 శాతం సుంకాన్ని విధించిన విషయం తెలిసిందే. గత నెల 20న విధించిన 25 శాతంతో కలిపి ఇప్పుడు మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగిన ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. "రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలే మాకు అత్యంత ప్రాధాన్యం. ఈ విషయంలో భారత్ ఎన్నటికీ రాజీపడదు. ఇందుకోసం నేను వ్యక్తిగతంగా భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని తెలుసు. అయినా నేను సిద్ధంగా ఉన్నాను. దేశ రైతుల కోసం భారత్ సిద్ధంగా ఉంది" అని ఆయన తేల్చిచెప్పారు. అమెరికా చర్యపై భారత విదేశాంగ శాఖ కూడా తీవ్రంగా స్పందించింది. రష్యా చమురు దిగుమతుల విషయంలో భారత్‌ను లక్ష్యంగా చేసుకోవడం "అన్యాయమైన, అహేతుకమైన చర్య" అని పేర్కొంది. దేశ ప్రయోజనాల పరిరక్షణకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామని స్పష్టం చేసింది. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకునే తమ దిగుమతులు ఉంటాయని తెలిపింది.

# తెలంగాణను దోచుకుంటున్న 20 మంది సీమాంధ్రులు

**టైం వచ్చినప్పుడు బండారం బయటపెడ్త**
**భూములు, కాంట్రాక్టులు, ఇసుక లూటీ**
**మూడున్నరేండ్లే రేవంత్ ముఖ్యమంత్రి!**
**ప్రతిపక్షాన్ని తిట్టడం తప్ప చేస్తున్నదేంది?**
**ఆయన తన భాషను మార్చుకోవాలి**
**ఆవేశపూరిత ప్రసంగాలతో ఒరిగేదేంది?**
**సోషల్‌మీడియాపై సీఎం తీరు సరికాదు**
**రేవంత్‌పై రాజగోపాల్‌రెడ్డి మళ్లీ ఫైర్**



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిరిగానే తెలంగాణలోనూ 20 మంది సీమాంధ్ర పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, సమయం వచ్చినప్పుడు వారి బండారం బయట పెడతానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వారందరూ కలిసి తెలంగాణ సంపదను లూటీ చేస్తున్నారని, కాంట్రాక్టులు, భూములు, ఇసుక మాఫియా విషయాల్లో కానీ, తెలంగాణ ప్రాంతానికి, ప్రజలకు అన్యాయం చేసే పని ఎవరు చేసినా బహిరంగంగా మాట్లాడతానని చెప్పారు. గతంలో మాదిరిగా సీమాంధ్ర పెట్టుబడిదారులు వచ్చి తెలంగాణలో కోట్ల రూపాయలు దోచుకుంటామంటే కుదరదని స్పష్టంచేశారు. అవసరమైతే ఇంకో పోరాటం చేస్తాం కానీ భయపడేది లేదని తేల్చి చెప్పారు. పదవుల కోసం దిగజారి ప్రవర్తించలేమని చెప్పారు.

తెలంగాణ ప్రజల కోసం ఎటువంటి త్యాగమైనా సిద్ధమని పేర్కొన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా అసోసియేషన్ అధ్యక్షుడు రజనీకాంత్ ఆధ్వర్యంలో పలువురు ప్రతినిధులు బుధవారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండేది మరో మూడున్నరేండ్లు మాత్రమేనని, ఆ తర్వాత ఎవరు అనేది ఎన్నికల తర్వాత చూద్దామని పేర్కొన్నారు. ప్రతిపక్షాలను తిట్టడం తప్ప ప్రభుత్వం ఏర్పడిన ఈ 20 నెలల్లో ప్రజలకు ఏం చేసిందని ప్రశ్నించారు. ప్రతిపక్షాన్ని తిట్టడం, ఆవేశపూరిత ప్రసంగాల వల్ల ఉపయోగమేంటని నిలదీశారు. ప్రజలు కూడా ఇదే విషయాన్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మాటలు తగ్గించి, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిగా ఏం చేస్తారో చెప్పాలని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ప్రజలు చెప్పిందే తాను చెప్తున్నానని, తాను వ్యక్తిగతంగా మాట్లాడటం లేదని స్పష్టం చేశారు. సీఎం ప్రతిపక్షాలను తిట్టడం మానేసి ప్రభుత్వం ఏం చేస్తున్నదో చెప్పాలని సూచించారు. రేవంత్‌రెడ్డి తన భాష మార్చుకోవాని సూచించారు. తనకు మంత్రి పదవి విషయంలో హైకమాండ్ ప్రామిస్ చేసిందని మరోసారి గుర్తుచేశారు. తన మంత్రి పదవి విషయం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి తెలియదని రాజగోపాల్‌రెడ్డి తెలిపారు.

బీఆర్‌ఎస్‌లోకి వెళ్తే ఎప్పుడో మంత్రి పదవి వచ్చేది

తాను బీఆర్‌ఎస్‌లోకి వెళ్లి ఉంటే కేసీఆర్ తనకు ఎప్పుడో మంత్రి పదవి ఇచ్చేవారని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తినైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఉండేవాడినే కాదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేసి ప్రభుత్వాన్ని మునుగోడుకు తీసుకొచ్చానని చెప్పారు. కాంగ్రెస్ అధిష్ఠానం హామీ మేరకే కాంగ్రెస్‌లోకి వచ్చి పోరాటం చేస్తున్నానని, ప్రజల పక్షాన పనిచేస్తానని చెప్పారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి 20 నెలలైనా తనకు మంత్రి పదవి రానందుకు బాధలేదని చెప్పారు. ఖాళీగా ఉన్న మంత్రి పదవులను వీలైనంత త్వరగా భర్తీ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను త్వరగా జరిపించాలని పేర్కొన్నారు. భాష, హావభావాలు మార్చుకుని మంత్రివర్గంలో అందరికీ మాట్లాడే అవకాశం ఇవ్వాలని రేవంత్‌కు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారని, అవినీతికి పాల్పడిన వారిని శిక్షిస్తామని అన్నారని, కాబట్టి ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.

రేవంత్‌ను విమర్శించడం లేదు


సీఎం రేవంత్‌రెడ్డికి తాను సలహాలు, సూచనలు మాత్రమే ఇస్తున్నానని, విమర్శలు చేయడం లేదని రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సీఎం అయినా, మంత్రులైనా డిజిటల్ మీడియా సోదరులను అవమానించకూడదని హితవు పలికారు. ఉద్యమంలో బాసటగా నిలిచిన సోషల్ మీడియాపై సీఎం వ్యాఖ్యలు సరికాదని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో డిజిటల్ మీడియా పని చేసిన తీరును ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. పోరాడిన డిజిటల్ మీడియా ప్రతినిధులను గౌరవించుకోవాలి తప్పితే అవమానించడం సబబు కాదని పేర్కొన్నారు. సోషల మీడియా విషయంలో 'ఓడ దాటే వరకు ఓడ మల్లన్న.. ఓడ దాటాక బోడి మల్లన్న' అన్నట్టు రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలంగాణ ఎవరి సొత్తు కాదని, అహంకారపూరిత పాలన చేయడం మంచిది కాదని హితవు పలికారు.

ఇది త్యాగాల పునాదుల మీద ఏర్పడిన రాష్ట్రమని, రాష్ట్ర సాధనలో ప్రతి ఒకరి పాత్ర ఉందని గుర్తుచేశారు. అధికారం, పదవులు శాశ్వతం కాదని అన్నారు. తెలంగాణ సమాజం ఆత్మగౌరవాన్ని కోరుకుంటున్నదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌కు వచ్చానని, బీజేపీలో తనకు మంచి గౌరవం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వచ్చానని చెప్పారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి డిజిటల్ మీడియాను ఉద్దేశించి చులకనగా, అవమానకరంగా మాట్లాడితే బాధనిపించి మంచి పద్ధతి కాదని ట్వీట్ చేశానని స్పష్టం చేశారు. అవినీతి రహిత పాలన సాగించే ప్రభుత్వమే మనకు కావాలని, అటువంటి పాలకులే కావాలని రాజగోపాల్‌రెడ్డి వివరించారు.

డీకే శివకుమార్‌తో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి భేటీ

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భేటీ అయ్యారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు బుధవారం హైదరాబాద్ వచ్చిన డీకేతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయాల గురించి వీరు చర్చించినట్టు సమాచారం. ఎన్నికల సమయంలో పార్టీలో చేరేటప్పుడు అధిష్ఠానం తనకు మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని.. తన తర్వాత పార్టీలోకి వచ్చిన వారికి కూడా పదవులు ఇస్తున్నప్పటికీ తనకు మాత్రం ఇవ్వడంలేదని ఈ సందర్భంగా డీకేకు వివరించినట్టు తెలిసింది. అధిష్ఠానమే మాటతప్పితే పార్టీ క్యాడర్‌కు నమ్మకం పోతుందన్న విషయాన్ని హైకమాండ్‌కు గుర్తుచేయాలని కోరారు.


# తనంతట తాను గుండ్రంగా తిరుగుతున్న చింత మొక్క సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్న గ్రామస్తులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాసం న్యూస్ ఆగస్టు 7

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారాంపురంలో చోటు చేసుకున్న వింత ఘటన బ్రహ్మం గారి కాలజ్ఞానం నిజమవుతుందా అని తండోపతండాలుగా వచ్చి చూస్తున్న ప్రజలు

# నేతన్నలకు జాతీయ చేనేత దినోత్సవ శుభాకంక్షలు మంత్రి సవిత



అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 7

సీఎం చంద్రబాబు పాలనలోనే చేనేతకు స్వర్ణయుగం నేతన్నలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నాం నేడు 3 పథకాలకు సీఎం చంద్రబాబు శ్రీకారం మంత్రి సవిత ఉచిత విద్యుత్, చేనేత వస్త్రాలపై 5శాతంజీఎస్టీ మినహాయింపు, త్రిఫ్ట్ నిధులు మంజూరు త్వరలో చేనేత సహకార సంఘాల ఎన్నికలు మంత్రి సవిత జారీచేసిన వారు రాష్ట్రబీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# మంగళగిరిభారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.



గుంటూరు జిల్లా నివాస్ న్యూస్ ఆగస్ట్ 7

గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం: ముఖ్యమంత్రి చంద్రబాబు మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది.

# పోస్టర్లు ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7

భగత్ సింగ్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 2 వరకు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్లో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలకు సంబంధించిన పోస్టర్స్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించాలని ఎమ్మెల్యే భగత్ సింగ్ కమిటీని కోరారు.

# అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు...





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:- అల్వాల్ లోని వేయి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. గురువారం అల్వాల్ లోని టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని ఇంకా ఎంత పని పెండింగ్లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు నర్సింగ్ కాలేజ్ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన పరమైన అనుమతులు కొరకు సంబంధిత కార్యదర్శిలతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి భవన నిర్మాణం మొత్తము 7 అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని డిసెంబర్ 2026 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్కు వివరించారు అదేవిధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ. కోటి విరాళం

తిరుమల నివాస్ న్యూస్ ఆగస్టు 7



తిరుమల, 2025 ఆగస్టు 07 శ్రీ వేంకటేశ్వర ప్రాణదానం ట్రస్టుకు గురువారం రూ.కోటి విరాళంగా అందింది. రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ తో కలిసి దాత సికెపిసి ప్రాపర్టీస్ ఎండి శ్రీ చిరాగ్ పురుషోత్తం ఈ మేరకు విరాళం డిడిని టిటిడి చైర్మన్ శ్రీ బీ.ఆర్ నాయుడుకు అందజేశారు. తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎందరో పేద రోగులకు శ్రీ వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తున్న టిటిడి ఔదార్యాన్ని దాత కొనియాడారు. గుండె, మూత్రపిండాలు, మెదడు మొదలైన ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న అనేకమంది పేదలకు ఉచిత సేవలందిస్తున్న ఇలాంటి గొప్ప ట్రస్ట్ కు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో రూ. కోటి విరాళం అందజేసినందుకు దాతను టీటీడీ చైర్మన్ అభినందించారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే విడుదల చేయబడినది.


# సృష్టి ఫెర్టిలిటీ కేసు.. 9 మంది ఏజెంట్ల అరెస్ట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

సృష్టి ఫెర్టిలిటీ స్కాంలో ఒక్కొక్కటిగా నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో అరెస్టుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. తాజాగా పలు రాష్ట్రాలకు చెందిన 9 మంది ఏజెంట్లను గోపాలపురం పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్టులు 26కి చేరాయి. అరెస్ట్ అయిన వారిలో డాక్టర్లు, మహిళా ఏజెంట్లు అధికంగా ఉన్నారు. డాక్టర్ నమ్రతకు చెందిన బ్యాంక్ ఖాతాలు, హాస్పిటల్ అకౌంట్లను ఇప్పటికే ఫ్రీజ్ చేశారు.


# ఆహారధాన్యాల దిగుబడులతో దేశానికి స్వావలంబన చేకూర్చిన హరిత విప్లవ పితామహుడు,భారతదేశం గర్వించదగ్గ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీ ఎమ్.ఎస్.స్వామినాథన్ జన్మదినం-ఆగస్టు7.




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

భారత వ్యవసాయ రంగాన్ని ఆధునికీకరించి,అత్యధిక దిగుబడులు పొందడానికి కృషిచేసి, 'ఆహారభద్రత'ను కల్పించిన స్వామినాథన్ శత జయంతి (7.8.1925) సందర్భంగా...ఆ రైతు పక్షపాతి గొప్పదనాన్ని, ఆయన రైతులకొనర్చిన సేవలకు నివాళి సమర్పణ


# నైపుణ్యం జాబ్ పోర్టల్‌ను ప్రకటించిన మంత్రి లోకేష్




**అమరావతి నివాస్ న్యూస్ ఆగస్టు 7**

సెప్టెంబర్ 1 నుంచి అందుబాటులోకి పోర్టల్ నిరుద్యోగులు, ఉపాధి కల్పన సంస్థల మధ్య వేదిక-లోకేష్

# ఫ్లైఓవర్‌పై స్టంట్స్ చేస్తూ యువకులు హల్‌చల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

హైదరాబాద్-ఆరాంఘర్ ఫ్లైఓవర్‌పై వాహనదారులను ఇబ్బందిపెడుతూ ప్రమాదకరంగా స్కూటీలపై స్టంట్లు చేసిన ఆకతాయిలు ఒకరు ప్రమాదకరంగా స్కూటీ నడుపుతుంటే, పక్కనే మరో స్కూటీపై వెళ్తూ దృశ్యాలను రికార్డు చేసిన యువకులు.


# శ్రీ చైతన్య నాగారం బ్రాంచ్ లలో అనుమతులకు మించి అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారి కీసర మండల్ జమదగ్ని తనిఖీలు...



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగష్టు, 07 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

నాగారం మున్సిపాలిటీ రాంపల్లి ఐరిష్ ఎదువల్లెయ్ స్కూల్ రాంపల్లి బ్రాంచ్, శ్రీ చైతన్య నాగారం బ్రాంచ్ లలో అనుమతులకు మించి అదనపు తరగతులు నిర్వహిస్తున్నారని విద్యాశాఖ అధికారి కీసర మండల్ జమదగ్ని తనిఖీలు నిర్వహించి ఐరిష్ స్కూల్ లో 9 మరియు 10వ తరగతి క్లాసులను అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ నాగారం బ్రాంచ్ లో 8 9 10 వ తరగతులు సీజ్ చేశామని పత్రిక ముఖంగా తెలపడం జరిగింది వివరాల్లోకి వెళితే ఐరిష్ ఎదువల్లెయ్ స్కూల్ రాంపల్లి బ్రాంచ్ కు కేవలం 8వ తరగతి వరకు అనుమతులు ఉండగా మరియు శ్రీ చైతన్య స్కూల్ నాగారం బ్రాంచ్ కు ఏడవ తరగతి వరకు అనుమతులు ఉండగా అదనంగా గత సంవత్సరం నుండి పదవ తరగతి వరకు అడ్మిషన్లు తీసుకుంటూ ఎలాంటి అనుమతులు లేకుండా 10వ తరగతి వరకు నడుపుతున్నారని సమాచారం అందిన వెంటనే కీసర మండల విద్యాశాఖ అధికారి జమదగ్ని తనిఖీలు నిర్వహించడం జరిగింది అనంతరం తనిఖీలలో ఆరోపణలు నిజం కావడంతో ఐరిష్ స్కూల్ 9 మరియు 10వ తరగతులు అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ లో 8 9 10 వ తరగతులు సీజ్ చేయడం జరిగింది అదేవిధంగా స్కూల్ యాజమాన్యానికి నోటీసులు కూడా జారీ చేయడం జరిగిందని విద్యాశాఖ అధికారి జమదగ్ని తెలిపారు అదేవిధంగా విద్యార్థులను ప్రభుత్వం ద్వారా అనుమతులు పొందిన విద్యా సంస్థలు చేర్పించాలని తల్లిదండ్రులకు సందేశాలు ఇచ్చారు ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం ద్వారా అనుమతులు పొంది ఉన్న ప్రైవేటు స్కూళ్లలో మాత్రమే విద్యార్థులను చేర్పించాలని లేకపోతే ఇదేవిధంగా విద్యార్థుల భవిష్యత్తు పాడే అవకాశాలు ఉన్నాయని అంతేకాకుండా విద్యార్థుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఎంతైనా లేకపోలేదని అన్నారు ఇలాంటి అనుమతులు లేని విద్యాసంస్థల్లో చేర్పించే విద్యార్థుల భవిష్యత్తులతో చిలకడదు అని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలు ఇవ్వడం జరిగింది అదేవిధంగా ఇలా అనుమతులకు మించి అదనంగా తరగతులు నడుపుతున్న విద్యాసంస్థలపై ఖచ్చితంగా తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

# విజయవాడలో ఏసీబీకి చిక్కిన భారీ తిమింగలం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

విజయవాడ ఏపీలో ఏసీబీ(ఏ సి బి)కి భారీ తిమింగలం చిక్కింది. విజయవాడలో లంచం తీసుకుంటూ గిరిజన సంక్షేమశాఖ ఈఎన్‌సీ అబ్బవరపు శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు చిక్కారు గుత్తేదారు కృష్ణంరాజు నుంచి రూ.25లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల బిల్లులు చెల్లించేందుకు శ్రీనివాస్ భారీగా లంచం డిమాండ్ చేశారు. గుత్తేదారు ఆయనకు ఇప్పటికే రూ.25లక్షలు చెల్లించారు. మరో రూ.25లక్షలు ఇవ్వాలని శ్రీనివాస్ కోరడంతో కృష్ణంరాజు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు వలపన్ని ఈఎన్‌సీని పట్టుకున్నారు.

# ఒకవైపు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తుంటే మంగళగిరిలో మాత్రం ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ నడుస్తోంది.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఆగస్ట్7**

ఢిల్లీలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు , మంగళగిరి గల్లీలో మీ లోకేష్ పరిపాలన నడుస్తోంది. మంగళగిరి ప్రజల దశాబ్దాల కల సొంత ఇళ్ల పట్టాలు కలను నెరవేర్చాం.

# ట్రంప్ పుండు మీద కారం చల్లుతున్నరు ఆగస్ట్‌లో ఇండియా పర్యటనకు పుతిన్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**




న్యూ ఢిల్లీభారత్-రష్యా స్నేహ బంధాన్ని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంత హెచ్చరించిన భారత్ రష్యాతో ఫ్రెండ్?షిప్? కొనసాగిస్తుండటాన్ని తట్టుకోలేకపోతున్నా ట్రంప్ ఇండియాపై వాణిజ్య సుంకాలు విధిస్తూ శునకానందం పొందుతున్నారు. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తోందన్న నెపంతో ఇప్పటికే ఇండియాపై 50 శాతం ట్రారిఫ్?లు విధించారు. ట్రంప్ భారత్?పై ఏకపక్షంగా సుంకాలు విధిస్తుండటంతో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య పరిస్థితులు ఉద్రిక్తంగా మారుతున్నాయి. ఈ తరుణంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు రానున్నారు. 2025 ఆగస్ట్?లో పుతిన్ ఇండియాలో పర్యటించనున్నారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో జాతీయ భద్రతా సలహాదారు (%చీూా%) అజిత్ దోవల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. ఆగస్ట్?లో పుతిన్ ఇండియాకు వస్తారని చెప్పిన అజిత్ దోవల్.. ఏ తేదీల్లో వస్తాడనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. అయితే.. ఇంటర్‌ఫ్యాక్స్ వార్తా సంస్థ మాత్రం ఆగస్టు చివరిలో పుతిన్ ఇండియా పర్యటనకు వెళ్తాడని పేర్కొంది. 2022లో రష్యా-ఉక్రెయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత ఇదే పుతిన్ తొలి భారత పర్యటన. ఓ వైపు రష్యాతో వాణిజ్య సంబంధాలు తెంచుకోవాలని ట్రంప్ హెచ్చరిస్తుంటే.. మరోవైపు పుతిన్ భారత పర్యటనకు రావడం ప్రపంచదేశాల్లో చర్చనీయాంశంగా మారింది. పుతిన్ భారత పర్యటనపై అమెరికా ఏ విధంగా రియాక్ట్ అవుతుందో చూడాలి.

భారత్?పై 24 గంటల్లో మరిన్ని అదనపు సుంకాలు విధిస్తానన్న అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేసిన విషయం తెలిసిందే. భారత్?పై మరో 25 శాతం అదనపు సుంకాలు విధించారు. తొలుత 2025, జూలై 30న ఇండియాపై 25 శాతం టారిఫ్స్ విధించిన ట్రంప్.. 2025, ఆగస్ట్ 6న మరో 25 శాతం అదనపు సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు 2025, ఆగస్ట్ 27వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. తాజా సుంకాలతో భారత్‌పై మొత్తం 50 శాతం టారిఫ్‌లు విధించింది అమెరికా. భారతపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తూ బుధవారం (ఆగస్ట్ 6) కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు ట్రంప్. దీంతో ఇప్పటి నుంచి అమెరికాలో భారత దిగుమతులపై 50 శాతం సుంకాలు అమలు కానున్నాయి. అమెరికా హెచ్చరించినప్పటికీ రష్యా నుంచి భారత్ ఆయిల్ కొనుగోలు చేస్తుండటంతోనే ట్రంప్ భారత్?పై అదనపు సుంకాలు విధించారని వైట్ హౌజ్ ధృవీకరించింది.

# ట్రంప్ టారిఫ్స్‌తీవ్రంగా ప్రభావితమయ్యే రంగాలివే

## రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై అమెరికా తీవ్ర ఆగ్రహం
## భారత కీలక ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం సుంకం విధింపు
## ఇవాళ్టి నుంచి దశలవారీగా అమల్లోకి కొత్త టారిఫ్‌లు
## లెదర్, జ్యూయలరీ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా ప్రభావితం
## భారత ఎగుమతులు సగానికి పడిపోయే ప్రమాదం
## లక్షలాది ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని తీవ్ర ఆందోళన

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు7**




భారత్‌తో వాణిజ్య సంబంధాల విషయంలో అమెరికా సంచలన నిర్ణయం తీసుకుంది. రష్యా నుంచి నిరంతరాయంగా చమురు కొనుగోలు చేస్తున్నందుకు ప్రతిగా, భారత్ నుంచి దిగుమతి అయ్యే కీలక ఉత్పత్తులపై ఏకంగా 50 శాతం మేర భారీ సుంకాలను విధిస్తున్నట్టు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నిర్ణయంతో లెదర్, వజ్రాలు-ఆభరణాలు, టెక్స్‌టైల్స్, రసాయనాలు వంటి భారత కీలక ఎగుమతి రంగాలు తీవ్ర సంక్షోభంలో పడ్డాయి.

అమెరికా ప్రకటించిన ఈ కొత్త సుంకాలు దశలవారీగా అమల్లోకి రానున్నాయి. ఇప్పటికే ఉన్న సుంకానికి అదనంగా, ఈ రోజు నుంచి 25 శాతం, ఆ తర్వాత ఆగస్టు 27 నుంచి మరో 25 శాతం సుంకాన్ని పెంచనున్నారు. ఈ భారీ పెంపుతో అమెరికాకు వెళ్లే భారత ఎగుమతులు 40 నుంచి 50 శాతం వరకు పడిపోయే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దీనివల్ల అమెరికా మార్కెట్లో భారత వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి, వాటికి గిరాకీ తగ్గే అవకాశం ఉంది.

ఈ సుంకాల ప్రభావం అత్యధికంగా టెక్స్‌టైల్స్, వజ్రాలు-ఆభరణాలు, లెదర్, పాదరక్షలు, రొయ్యలు, రసాయనాలు, యంత్ర పరికరాల రంగాలపై పడనుంది. ముఖ్యంగా, భారత ఎగుమతుల్లో కీలక పాత్ర పోషిస్తున్న వజ్రాలు, ఆభరణాల పరిశ్రమపై ఈ ప్రభావం తీవ్రంగా ఉంటుందని జెమ్ అండ్ జ్యూయలరీ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ వంటి వాణిజ్య సంఘాలు హెచ్చరించాయి. గతంలో అమెరికా 10 శాతం సుంకం విధించినప్పుడే దాదాపు 50,000 మంది కార్మికులు ఉద్యోగాలు కోల్పోయారని, ఇప్పుడు 50 శాతం పెంపుతో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశాయి.

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీ వంటి ఇతర దేశాలను వదిలేసి, కేవలం భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ శిక్షాత్మక సుంకాలను విధించడం గమనార్హం. జాతీయ భద్రత, విదేశాంగ విధాన కారణాలను చూపుతూ అమెరికా ఈ నిర్ణయాన్ని సమర్థించుకుంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు కోరుతూ భారత, అమెరికా వాణిజ్య సంఘాలు చేసిన ప్రయత్నాలు ఇప్పటివరకు ఫలించలేదు. ఈ పరిణామంతో న్యూఢిల్లీ, వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# స్కూళ్లకు వరుసగా మూడు రోజులు సెలవు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 07**



తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థులకు గుడ్ న్యూస్ వారికి వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. దీంతో మూడు రోజుల పాటు.. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు మూతపడనున్నాయి. ఆగస్ట్ 8వ తేదీ శ్రావణ శుక్రవారం, ఆప్షన్ హాలిడే ఆగస్ట్ 9వ తేదీ రాఖీ పౌర్ణమి. అదీకాక ఆ రోజు రెండో శనివారం కూడా. ఇక ఆగస్ట్ 10 వ తేదీ ఆదివారం. దీంతో బడులు, కాలేజీలకు వరుసగా మూడు రోజులు సెలవులు ఇచ్చారు.అయితే వరుసగా స్కూళ్లకు సెలవులు రావడంతో.. దూర ప్రాంతాల్లో ఉండి హాస్టల్లో చదువుకుంటున్న హాస్టల్ విద్యార్థులతో పలు బస్ స్టాండ్లు రద్దీగా మారాయి. మరోవైపు ఆగస్ట్ 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం. ఆ రోజు సైతం సెలవు దినమే. ఆగస్ట్ 16వ తేదీ శ్రీకృష్ణాష్టమి దీంతో శనివారం సెలవు వచ్చింది. ఇక ఆగస్ట్ 17వ తేదీ ఆదివారం. దీంతో ఈ వారంతోపాటు వచ్చే వారంలో సైతం శుక్ర, శని, ఆదివారాలు వరుసగా సెలవులు వచ్చాయి. ఆ రోజుల్లో సైతం తమ పిల్లలతో టూర్లు వెళ్లేందుకు తల్లిదండ్రులు సమాయత్త మవుతున్నారు.

# బెల్ట్ షాపు కోసం టీడీపీ నేతల గొడవ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్**

ఆగస్టు 7 కొడవళ్లు, ఇనుప రాడ్లు, మారణాయుధాలతో ఇరువర్గాల దాడులు అనంతపురం జిల్లా కుందుర్పి మండలం ఎల్లచింత గ్రామంలో ఘటన ఏడాదిగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న టీడీపీ నేత వడ్డే తిమ్మప్ప పోటీగా మరో బెల్ట్ షాపు ప్రారంభించిన మరో టీడీపీ నేత వీరారెడ్డి మద్యం వ్యాపారంలో ఆధిపత్యం కోసం ఒకరిపై మరొకరు దాడులు టీడీపీ నేతల ఘర్షణతో స్థానికుల్లో భయాందోళన ఉద్రిక్తత



## కేంద్ర ఆరోగ్య మంత్రితో భేటీ అయిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఈ ఎస్ ఐ హాస్పిటల్స్ అభివృద్ధి కోసం కేంద్రానికి విజ్ఞప్తి



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**

పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవియా ని కలిసిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరియు తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి రాష్ట్రంలో ఉన్న రెండు ముఖ్య ఆరోగ్య మౌలిక వసతుల అంశాలను ప్రస్తావించారు. వారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి కింది రెండు అంశాలపై విజ్ఞప్తి చేశారు రామగుండం ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మాణం. త్వరగా పూర్తి చేయాలని కోరారు. వేలాదిమంది కార్మికులు ఆశ్రయించే ఈ ఆసుపత్రి నెమ్మదిగా నిర్మాణంలో ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. హైదరాబాద్ ఉప్పల్ లోని ఈ ఎస్ ఐ హాస్పిటల్‌ను ఆధునీకరించాలని, అందులో వైద్య సదుపాయాలను విస్తరించాలనే అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ , మాట్లాడుతూ మన కార్మికులకు మెరుగైన వైద్యం అందాలంటే ఈ హాస్పిటల్స్ చాలా ముఖ్యం. నేను ఈ విషయాన్ని పార్లమెంట్ లో కూడా చెప్పాను. ఇది పెద్దపల్లి ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయం." అని స్పష్టం చేశారు. మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఈ ఎస్ ఐ. హాస్పిటల్స్ వలన కార్మిక కుటుంబాలకు రక్షణ లభిస్తుంది. కేంద్రం సహకరించాలి. తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తోంది. కేంద్ర మంత్రి మాండవియా సానుకూలంగా స్పందించి, విషయం ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకుంటాం. తక్షణమే ఆ మేరకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

## మహాలక్ష్మి పథకం కింద రూ.2500 ఇస్తున్నారంటూ పుకార్లు




**నిజామాబాద్ జిల్లా నివాస్ న్యూస్ ఆగస్టు 7**

దారుణంగా కొట్టుకున్న మహిళలు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసులో మహాలక్ష్మి పథకం కింద రూ. 2,500 జమ చేస్తున్నారంటూ పుకార్లు ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంకులో అకౌంట్ ఉంటేనే వస్తుందని వదంతులు రావడంతో ఆధార్ కార్డులు పట్టుకొని పోస్టాఫీసు ముందు బారులు తీరిన మహిళలు ఈ క్రమంలో తోపులాట చేసుకొని దారుణంగా కొట్టుకున్న మహిళలు

## చేపలు మృత్యువాత

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కాళ్ల : మండలంలోని దొడ్డ నపూడి గ్రామ రెవెన్యూ పరిధిలో గల చేపల చెరువులో వందల సంఖ్యలో చేపలు గురువారం మృతిచెందాయి. దీంతో ఆ చెరువును లీజు తీసుకుని, చేపలు పెంచుతున్న కాళ్ల గ్రామానికి చెందిన పి.సత్యనారాయణ లబోదిబోమంటున్నారు. చేపలు తేలిపోవడంతో చేపలను గట్లపై పూడ్చి వేస్తున్నారు. 100 టన్నుల చేపలు చనిపోయాయి పి.సత్యనారాయణ, ఆక్వా రైతు, కాళ్లదొడ్డనపూడి గ్రామంలో 75 ఎకరాల చేపల చెరువులు సాగు చేసుకుంటున్నాం. ప్రస్తుతం కేజీ చేప ధర రూ. 118 ఉంది. కేజీన్నర, రెండు కేజీల చేపలు ఆకస్మాత్తుగా చేపల చెరువులో సుమారు 100 టన్నుల చేపలు చనిపోయాయి. వాటి విలువ రూ.కోటి 50 లక్షలు ఉంటాయి. వాతావరణం తేడా అనుకుంటే చుట్టుపక్కల చెరువులు బాగానే ఉన్నాయి. విషయం ఏమిటో అర్థం కావడం లేదు. మత్స్యశాఖ అధికారులు పరిశీలించి న్యాయం చేయాలి.చేపలకు వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలిఎం.ఇందిర ప్రియదర్శిని, మత్స్యశాఖ అధికారిణి,



కాళ్లచెరువులోని నీటిలో ఆక్సిజన్ స్థాయి తగ్గడం, పిహెచ్ స్థాయి మారడం వల్ల చేపల మరణానికి దారితీస్తాయి. ముఖ్యంగా ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్నప్పుడు నీటిలో ఆక్సిజన్ స్థాయి తగ్గుతుంది. దీనివల్ల చేపలు ఊపిరాడక చనిపోతాయి. కొన్ని రకాల వ్యాధులు చేపలకు సోకినప్పుడు అవి మరణిస్తాయి.

## వాటర్ ట్యాంక్ ప్రారంభించిన రాజోలు ఎమ్మెల్యే దేవ



సఖినేటిపల్లి **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆగస్టు7:అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లిలంక గ్రామంలో ఆంధ్రపదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మంజూరు చేసిన పర్యావరణ పరిహార నిధులు నుండి రూ. 32 లక్షల రూ.లతో నిర్మించిన 40 వేల లీటర్ల సామర్ధ్యంగల మంచి నీటి వాటర్ ట్యాంక్ ను శాసన సభ్యులు దేవ వరప్రసాద్ ప్రారంభించారు.శాసన సభ్యులు మాట్లాడుతూ ఏడాది కాలంలో నియోజకవర్గం లో అనేక వాటర్ ట్యాంక్ లు నిర్మించుకొన్నామని, తద్వారా చాల గ్రామాలకి పూర్తి స్థాయిలో మంచి నీరు ఇవ్వ గలుగుతున్నామని ఇంకా చాల వాటర్ ట్యాంక్ లు నిర్మాణం అవసరం ఉందని, వాటిని కూడా త్వరలో పూర్తి చేసుకొందాం అని అన్నారు. ప్రతి ఇంటికి నీరు అందిస్తానని ఎన్నికల ఇచ్చిన మాటను జల జీవన్ మిషన్ సెంట్రల్ డెల్టా వాటర్ గ్రిడ్, ఎన్ జి టి ద్వారా త్వరలో నెరవేర్చబోతున్నాని తెలిపారు. 2025 లో గడువు ముగుస్తున్న జల జీవన్ మిషన్ ను ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి కేంద్ర ప్రభుత్వంతో సాన్నిహిత్యంతో రాష్ట్రంలో మరొక రెండేళ్లు ఈ మిషన్ ను కొనసాగించాలని కోరినట్లు తెలిపారు. ఏం జి టి పర్యావరణ పరిహార నిధులతో సఖినేటిపల్లిలంక వాటర్ ట్యాంక్ ను ప్రారంభోత్సవం చేసుకోవడం సంతోషమని, నిర్మాణానికి కారకులు అయిన యనముల వెంకటపతిరాజకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నకరికల్లు గ్రామపంచాయతీ నందు స్వామిత్ర కార్యక్రమం




నకరికల్లు **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో గల గృహములకు మరియు నివాస స్థలములకు యాజమాన్య శాశ్వత హక్కు పత్రములు ఇచ్చు సదుద్దేశంతో స్వామిత్వ కార్యక్రమము ప్రారంభించుట జరిగినది.అందులో భాగంగా నకరికల్లు మండలం నందు నకరికల్లు గ్రామపంచాయతీ నందు జరుగు స్వామిత్వ కార్యక్రమమును గౌరవ జిల్లా గ్రామ పంచాయతీ అధికారి,పల్నాడు శ్రీ నాగేశ్వర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి సర్వే బృందమునకు తగు సూచనలు జారి చేసి నిర్ణీత సమయములో సర్వే పూర్తిచేయవలేనని తెలియజేసియున్నారు. సంబధిత కార్యక్రమములో నకరికల్లు పంచాయతీ కార్యదర్శి కొమ్మవరపు వెంకట శివ ప్రసాద్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనున్నారు.

## శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి సేవలో ఏ పి టి డి సి చైర్మన్...



సఖినేటిపల్లి **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆగస్టు 6: డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డా నూకసాని బాలాజీ కుటుంబ సమేతముగా దర్శించుకొనియున్నారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేదాశిర్వచనం అందించినారు. వారికి ఆలయ పర్యవేక్షకులు పి విజయ సారధి శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యకు అధిక ప్రాధాన్యం

విజయనగరం: **నేటి అమరావతి:** సాధారణ విద్యార్థులతో పాటు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో విద్యాశాఖ ప్రత్యేక విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త ఏ. రామారావు అన్నారు. ఇటీవల ఛత్తీష్ గడ్ రాష్ట్రంలోని బిలాషపూర్ లో మేథో వైకల్యం గల ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు జాతీయస్థాయి స్పెషల్ ఒలింపిక్ గేమ్స్ నిర్వహించారు. ఈ జాతీయస్థాయి పోటీలలో రాష్ట్రం తరఫున జిల్లాలోని తెర్లాం ఉన్నత పాఠశాలకు చెందిన అడ్డా తోషిని బోసి బాల్ ఆటలో పాల్గొంది. వ్యక్తిగత విభాగంలో పోటీపడిన తోషిని మంచి ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా గురువారం విద్యాశాఖ, సమగ్ర శిక్షా ఉన్నతాధికార్లు తోషినిని తమ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి విద్యాశాఖ ఎంతో ప్రధాన్యత ఇస్తోందన్నారు. అందుకోసం పాఠశాలల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించడంతోపాటు, ప్రత్యేక ఉపాధ్యాయులను నియమించిందన్నారు.

## కేసీఆర్‌ను నేనేందుకు జైల్లో వేస్తాఫామ్‌హౌజ్‌లో ఆయనే బందీ అయ్యారు సీఎం రేవంత్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**




బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై మరోసారి హాట్ కామెంట్స్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. కేసీఆర్‌ను నేనేందుకు జైల్లో వేస్తానని.. ఫామ్‌హౌజ్‌లో ఆయనకు ఆయనే బందీ అయ్యారన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు.. చర్లపల్లి జైలుకు పెద్ద తేడా ఏముందని.. ఫామ్‌హౌజ్‌లో పర్యవేక్షణ ఉంటుంది.. జైల్లో పహారా ఉంటుంది అంతేనన్నారు రేవంత్ రెడ్డి. ఇంకా కొత్తగా ఆయన్ని జైల్లో పెట్టి శిక్షిందేముందని.. ప్రజలు ఓడించి ఫామ్‌హౌజ్‌కు పరిమితం చేయడమే కేసీఆర్‌కు పెద్ద శిక్ష అన్నారు. నెక్స్ట్ టైమ్ కూడా రాష్ట్రంలో అధికారం మాదేనని.. ఇక కేసీఆర్ దుప్పటి కప్పుకుని ఫామ్‌హౌస్‌లో పడుకోవాల్సిందేనని హాట్ కామెంట్ చేశారు. మేం దుప్పటి కప్పుకోని పడుకున్నా చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి ప్రజలే మళ్లీ మమ్మల్ని గెలిపిస్తారన్నారు. ఇతరుల ఇంటి వ్యవహారాల్లో వేలు పెట్టకుంటే అధికారం దానంతట అదే వస్తదని బీఆర్ఎస్?కు చురకలంటించారు. తాను ద్వేశపూరిత రాజకీయాలు చేయడం లేదని.. బీఆర్ఎస్ నేతలకు నైతికత గురించి మాట్లాడే హక్కు లేదని అన్నారు. ఇక, జూబ్లీహిల్స్ బై పోల్ గురించి మాట్లాడుతూ.. బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగొచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్ మంతర్?లో బుధవారం (ఆగస్ట్ 6) తెలంగాణ కాంగ్రెస్ మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ధర్నాలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. గురువారం (ఆగస్ట్ 7) అక్కడే మీడియా ప్రతినిధులతో చిట్ చాట్?గా మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాదీలకు గుడ్ న్యూస్.వరద సమస్యకు చెక్ పెట్టేందుకు స్మార్ట్ వాటర్ మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**




ఐటీ, ఫార్మా రంగాలకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్?ను వరద సమస్య వెంటాడుతోంది. చిన్న వర్షం పడిన కూడా సిటీ చిగురుటాకులా వణికిపోతుంది. విరామం ఇవ్వకుండా ఒక అర్ధగంట భారీ వర్షం పడితే నగరం చెరువులు, కుంటలను తలపిస్తోంది. వరద నీరు రోడ్లపైకి చేరి వాహనదారులు, బస్తీ వాసులు, లోతట్టు ప్రాంత ప్రజలకు నరకయాతన అనుభవించాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన హైదరాబాద్ నగరానికి వరద సమస్య ఒక మచ్చగా మారింది. ఈ క్రమంలో వరదలతో నానా అవస్థలు పడుతోన్న హైదరాబాదీలకు గుడ్ న్యూస్ చెప్పింది ప్రభుత్వం. హైదరాబాద్?లో వరద నియంత్రణ కోసం 'స్మార్ట్ వాటర్ మాస్టర్ ప్లాన్' సిద్ధం చేసేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. నగరంలో వరద సమస్యలపై దీర్ఘకాలిక పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ ప్రణాళిక తయారు చేయనుంది. నగరంలో వరద నివారణ, చెరువుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై మాస్టర్ ప్లాన్ రూపొందించనుంది. మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు అర్హత కలిగిన కన్సల్టెంట్?లను ఎంపిక చేసేందుకు టెండర్లు పిలవాలని జీహెచ్ఎంసీకి ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. మూసీ నది, హుస్సేన్ సాగర్ వల్ల ఏర్పడే వరదలను నివారించడంతో పాటు వరద నీటి కాలువలలో ఇతర వ్యర్థ జలాలు కలవకుండా చర్యలు తీసుకునేలా ప్లాన్ రూపొందించనున్నారు. వర్షం నీటిని సరైన పద్ధతిలో వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నారు.

## కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఆగస్టు 7**



బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిల్లును రాష్ట్రపతి ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నామన్నారు. 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఉన్న మార్గాలన్నింటిని ప్రయత్నించాం. కుదరనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాల్లో స్థానిక ఎన్నికలకు వెళ్లాలి. బీసీ రిజర్వేషన్ల అమలుకు మా వద్ద 3 మార్గాలు ఉన్నాయి. 50శాతం సీలింగ్‌పై గత ప్రభుత్వం తెచ్చిన చట్టాన్ని పక్కన పెట్టి జీవో ఇవ్వాలి. జీవో ఇస్తే ఎవరైనా కోర్టుకు వెళ్తే స్టే వస్తుంది. కాబట్టి లిజీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లే మొదటి మార్గం సాధ్యం కాదు. ఇప్పుడే స్థానిక ఎన్నికలు పెట్టకుండా ఆపడం రెండో మార్గం స్థానిక ఎన్నికలు ఆపితే కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆగుతాయి. కేంద్ర నిధులు రాకుంటే గ్రామాల్లో వ్యవస్థలు కుప్పకూలుతాయి. మూడో మార్గం పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వడం. బీసీలకు 42శాతం సీట్లపై ఇతర పార్టీలపైనా ఒత్తిడి తెస్తాం" అని సీఎం తెలిపారు. 42శాతం బిసి రిజర్వేషన్ లేకుండానే స్థానికసంస్థల ఎన్నికలకు పోయే అవకాశాలు దాదాపుగా స్పష్టం.

## తల్లిపాల వారోత్సవాల్లో...!

### ఎంజీఎం ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం




**వరంగల్ జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ ఆగస్టు 7:**

తల్లిపాలు శిశువుకి ఆరోగ్యానికి మూలస్తంభం అనే సందేశాన్ని వ్యాప్తి చేస్తూ, తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గురువారం ఎంజీఎం హాస్పిటల్‌లోని పీపి యూనిట్‌లో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మెరుగు యశస్విని మాట్లాడుతూ ం "శిశువు పుట్టిన వెంటనే, గంటలోపు తల్లి నుంచి వచ్చే పసుపు రంగు ముర్రిపాలు (కొలొస్ట్రమ్) తప్పనిసరిగా తినిపించాలి. ఇవి శిశువుకు తొలి టీకాగా పని చేసి వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి," అని చెప్పారు. అలాగే, "మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలనే ఇవ్వాలి. ఇది బిడ్డ ఆరోగ్యానికి మంచిదే కాకుండా తల్లికీ ప్రయోజనం కలిగిస్తుంది. తల్లిపాలను బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లి-బిడ్డల మధ్య భావోద్వేగ అనుబంధం పెరుగుతుంది. తల్లిలో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా తగ్గుతాయి" అని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సూపర్వైజర్ నర్మద, ఏఎన్ఎంలు ప్రేమలత, సులోచన, కోమల, లక్ష్మీబాయి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పార్వతీపురం : **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం, వక్తత్వం పోటీలను గిరిమిత్ర సమావేశ మందిరంలో గురువారం ఐటిడిఎ అధికారులు నిర్వహించారు. ఐటిడిఎ పిఒ అశుతోష్ శ్రీవాస్తవ పోటీలను పరిశీలించారు. "గిరిజన సంస్కృతి సంప్రదాయాలు" ఇతివృత్తంగా పోటీలను నిర్వహించారు. వీటిలో గెలుపొందిన విజేతలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున బహుమతులు అందజేస్తారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఆర్ కష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.సీతంపేట : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఐటిడిఎ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.